❖•❖•❖ 15 ❖•❖•❖

# "నీవన్నట్టే"

*"అందుకు ప్రధానయాజకుడు ఆయనను చూచి – 'నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను' అందుకు యేసు – 'నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురని' చెప్పెను" (మత్తయి 26:63, 64).*

ప్రధానయాజకుడు, కయప మరియు యూదుల మహాసభ యేసు మరణదండన నొందుటకు తగిన నిందితుడని నిర్ధారణ చేయుటకు వారి న్యాయ స్థానమునకు సంబంధించిన బలగము యొక్క బలముపై దృష్టిని కేంద్రీకరించారు కానీ వారు ఘోరముగా పరాజయము చెందుచుండిరి. వారు తీసుకొనివచ్చిన అబద్ధ సాక్షులు ఒకరి కొకరు పరస్పరము విరుద్ధమైన ప్రకటనలను చేయుచు వారు పనికిమాలినవారని రుజువు చేసుకొన్నారు, గనుక కయప, సభలో నున్నవారు తికమక పడ్డారు. చివరకు వారిలో ఇద్దరు మన ప్రభువు తన మరణమును సూచించుచూ దేవాలయములో చేసిన ప్రకటనకు వక్రమైన వ్యాఖ్యానమును వల్లెవేసారు ఆయన అలంకారికముగా చెప్పిన మాటలను అక్షరార్థముగా వివరించుచూ, వారు, "వీడు దేవాలయమును పడగొట్టి, మూడు దినములలో దానిని కట్టగలనని చెప్పెననిరి" (మత్తయి 26:61). ఏదిఏమైనా, ఇటువంటి సమాచారము, దానికి ఇవ్వగలిగినంత ఘోరమైన అర్థమును అపాదించినప్పటికిని, దానికి రోమా పరిపాలకుడైన పిలాతు నొద్ద విలువేమి ఉండదని కయప ఎరిగియుండెను.

యేసు దేవాలయమును గూర్చి చెప్పిన ప్రకటనను ఆ ఇద్దరు సాక్షులు ప్రస్తావించినప్పుడు, నిరాశాపూరితమైన తెగింపుతో నిండియుండిన కయప, “నీవు ఉత్తరమేమీయు చెప్పవా? వీరు నీ మీద పలుకుచున్న సాక్ష్యమేమిటి?” అని బిగ్గరగా కేకవేసాడు (మత్తయి 27:62). యేసుకు విరోధముగా ఏ రుజువునైనను కనుగొనలేక చివరకు కల్పించలేకపోయినందుకును అతనికి కలిగిన ఆశాభంగము ఎట్లుండెనో అతని స్వరము మరియు దాని తీవ్రత బయలుపర్చినవి. గనుక ఒక విశ్వసనీయమైన ప్రధాన యాజకుడు చేయు రీతిగా, యేసు నిర్దోషి అని ఘోషణ చేయుటకు బదులుగా, ఆయన మీద మోపబడుచుండిన నిరాధారమైన నిందలకు ప్రత్యుత్తరమిచ్చుటకు ప్రయత్నించుట ద్వారా యేసు తనను తానే దోషిగా నిర్ధారించుకొనునని ఆశించుచు, అంధకారములో చేతులు తడుముకొంటూ ముందుకు వెళ్లినట్లు ప్రవర్తించాడు. ప్రధాన యాజకుని అవమానముతో కూడిన మనస్తాపమునకు తోడుగా, “యేసు ఊరకుండెను” (మత్తయి 26:32బి). ఆయన మౌనము ఆ తీర్పుపై ఒక పిడుగు వంటి గద్దింపైనది! మౌనము చేత కయప యొక్క ఘాతకమైన ప్రణాళిక భంగము చేయబడినది! కల్పించుటకు కయప సఫలత చెందిన రుజువు యేసు తన పక్షమున ప్రతివాదించుటకు ఒక మాటయైనను పలుకుటకు యోగ్యమైనది కాదు. పరిపూర్ణమైన నీతితో కలిగిన గౌరవమునుబట్టి, యేసు ఏమియు మాటలాడక ఊరకుండెను.

ప్రధాన యాజకునికి అవసరమైన ఇతర అవకాశములు యిక ఏమియు మిగుల లేదు యేసు పైశాచికమైనవాడును, చట్టవిరుద్ధమైన దానిని చేయుటకు ఇతరులతో కుమ్మక్కగువాడైన దేవదూషకుడై యుండెననియు అక్కడ ఉండినవారికి అగుపించునట్లు చేయుచు, అతడు సత్యమును వక్రమార్గములోనికి మళ్ళించవలసి వచ్చినది. దేవదూషణ యొక్క రుజువు రోమా ప్రభుత్వమును ఒప్పించదు, కానీ అపఖ్యాతికరమైన తీర్పును కొనసాగింపజేయుచూ, యేసును సిలువ మరణమునకు అప్పగించునట్లు యూదుల మహా సభ ఒప్పుకొనునట్లు నచ్చజెప్పెను.

తన దురుద్దేశమును ముందుకు నెట్టుచూ అతడే దేశమును రక్షించువాడని అగుపించునట్లు నటించుచు, కయప యేసుతో “నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట చెప్పుమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను” (మత్తయి 26:63బి). దేవుని తోడని ఆనబెట్టినందువలన (లేవీయకాండము 5:1), దీనికి ప్రతిస్పందనగా ఆయన ఎవరో యేసు ఎరుకచేసెను. ఇప్పుడు, యిక దేని గూర్చియైనను ఆయన మౌనముగా ఊరకుండడు. యేసు చెప్పిన జవాబులోని మొదటి వాక్యభాగములో, ఒక నిర్ధారణలో, సంక్షిప్తమును, సూటియైన సమాధానము ఉండినది: “నీవన్నట్టే” (మత్తయి 26:63సి). “అవును నేనే” అని యేసు చెప్పినట్లు మార్కు చిత్రీకరించుచున్నాడు (మార్కు 14:62ఎ). ఇది యేసు చెప్పిన జవాబులో మత్తయి చేర్చని దానిలోను ఒక భాగమైయుండవచ్చును. “నేనే ఆయనని నీవే చెప్పావు” అని యేసు చెప్పిన మాటలు అసలు నిర్ధారణయై యుండును. భాషాసాంప్రదామైన వ్యక్తీకరణము “నీవన్నట్టే” అను దానిని మార్కు తన రోమా చదువరుల కొరకు “అవును నేనే” అను రెండు మాటలతో అనువదించాడనునది మరొక సాధ్యతయై యున్నది. యేసు ఆయన చెప్పిన దానిలో తనను తాను అతి స్పష్టముగా వ్యక్తము చేయుచున్నాడు: ఆయన, దేవుని కుమారుడు, ఆయన దైవత్వము గూర్చిన సత్యమును న్యాయస్థానమునకు నివేదించుచున్నాడు. ఆయన ఎవరైయున్నారో అని రూఢిగా తెలియజెప్పిన యేసు అంతటితో ఆగిపోలేదు; దానికి తోడుగా ఒక నిర్ధారణా వాగ్దానమును చేర్చాడు: “అయినప్పటికీ నేను చెప్పునదేమనగా,

ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురు" అని చెప్పాడు (మత్తయి 26:64). ఆయన క్రీస్తు, దేవుని కుమారుడు అయియుండెను, అయియున్నాడు, మరియు ఎల్లప్పుడు అయియుండును, ఏదియును – సిలువ మరణము సహితము – ఆయనను ఇలా కాకుండా తొలగించజాలదు లేక మార్చజాలదు. ఏదో ఒక దినమున తీర్పు నిమిత్తము అతడు యేసు యెదుట నిలువబడునని గ్రహించకుండానే, ఈనాడు యేసు ఈ విశాల గదిలో అతని యెదుట నిలువబడి యుండునట్లు కయప చూచుకొన్నాడు!

కయప మరియు అతని సహచరులు "క్రీస్తు" అనునది ఒక పదవి పేరనియు ఇశ్రాయేలుకు రాజ్యమును మరలా తెచ్చిపెట్టనై యుండిన దావీదు కుమారుడనియు అర్థమిచ్చుచున్నట్లు గ్రహించియుండవచ్చును, మరియు "దేవుని కుమారుడు" అనే బిరుదు దేవుడు ఏర్పరచుకొన్న ఆయన సేవకుడని అర్థమిచ్చుచున్నట్లు వారికి గోచరించి యుండవచ్చును. వచ్చుచున్నవాడు దైవత్వములోని రెండవ సభ్యుడు, కుమారుడైన దేవుడు అను అభిప్రాయము మెస్సీయాను గూర్చిన వారి దృక్పథములో బహుశ లేకపోయి యుండవచ్చును. యేసు వారికి ఈ పదముల గూర్చి ఒక క్రొత్త నిర్వచనమును తెలుపుచుండెను. ఆయన ఇచ్చిన జవాబులో, తరువాత భవిష్యత్తులో, వారు ఆయనను – సిలువ వేయవలెనని వారు ప్రణాళిక వేసుకొని యుండిన వానినే – దేవుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, నిత్య తీర్పును తీసికొని ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు చూచెదరని ఆయన ప్రవచించెను. దానియేలు 7:13 మరియు కీర్తనలు 110లోను గల వర్ణనలను – విద్వాంసులైన ఈ శాస్త్రులును పెద్దలును గుర్తించారనుటలో సందేహమేమీలేదు – ఉపయోగించుచూ ఒక దినాన వారు ఆయనను తండ్రిచేత పంపబడిన ఒక న్యాయాధిపతిగా చూచెదరని యేసు ముందుగానే తెలియజెప్పాడు. యేసు చెప్పుచుండిన విషయముల పట్ల ఘనమైనదని గణింపబడిన ఈ సభ శ్రద్ధ చూపియుండినట్లయితే, వారు ఇప్పుడు తీర్పు తీర్చుచున్నవాడే ఏదో ఒక దినాన వారి నిత్య న్యాయాధిపతియై యుండునని వారు ఒక తుది అభిప్రాయమునకు వచ్చెడివారు.

కొద్ది మాటల్లో – కయప మరియు మహా సభ సభ్యులకు పొడిగింపబడినది – చెప్పబడిన గంభీరమైన వాక్యము – యేసు ఆయన ఎవరైయున్నాడను విషయమై ఒక అఖండ దృశ్యాన్ని వారి ముందుంచాడు.

*ఆయనే క్రీస్తని, దేవుని చేత అభిషేకింపబడినవాడని, యేసు బహిరంగముగాను, ధైర్యముతోను, మరియు స్పష్టముగా ప్రకటించాడు.* యేసు ఈ సత్యమును ప్రకటించుచు తన పరిచర్యను ప్రారంభించలేదు. వాస్తవమునకు, ఆనాటి తొలి రోజుల్లో, ఆయన చేత స్వస్థత నొందినవారు ఆయన ఎవరైనదీ వారెవరికినీ తెలియజెప్పకూడదని వారికి ఆజ్ఞాపించాడు. ఆయన మెస్సీయాత్వము యుక్త కాలము వచ్చునంతవరకు ఒక రహస్యముగా ఉంచబడవలసినదై యుండినది. ఆయన ఎవరైయుండిన సత్యమును బహిరంగముచేయక మునుపు ఒక మహత్తకరమైన కార్యము నిమిత్తము చేయబడవలసిన ప్రాథమిక పని ఎంతో ఉండినది మరియు బోధించవలసియుండిన మౌలికమైన సత్యములు ఎన్నో ఉండినవి. రాజ్యమును ఆహ్వానించుటకు అనేకులు ఆసక్తి కలిగియుండిరి, కానీ యేసు యొక్క సిద్ధపాటు పనికి సమయము కావలసివచ్చినది. కయప యెదుట జరుగుచుండిన ఈ తీర్పు ఆయన ఎవరై యున్నారో లోకమునకు ప్రకటించుటకు ఆయన ఎన్నుకొన్న సమయమయ్యింది. ఈ

ఏర్పాటును మరియు పరిస్థితిని ఎన్నుకొని, ఆయన కయపతో, "నీవన్నట్టే" అని పలికాడు.

*ఆయన దేవుని కూమారుడని కూడా ధ్రువీకరించాడు.* కయప ప్రశ్నార్థకముగా నిండియున్న తన మనస్సుతో యేసును అడుగుచుండిన విషయమంతటి వివరాలు ఎరిగియుండకపోయినప్పటికిని, దైవిక సత్యమును గూర్చి ఉన్నతమైన స్థాయిలో యేసు అతనికి సమాధానమిచ్చాడు. పాత నిబంధన దేవదూషణను ఖండించుచున్నదని ఎరిగియుండి, కయప యేసు ఇచ్చిన సమాధానము ఆధారంగా వెంటనే మరణదండనను తీర్పుగా ప్రకటించాడు. అతడు భయముతో విభ్రాంతిచెందినాడనుటకు సాంకేతముగా తన వస్త్రము చంపుకొని, "వీడు దేవదూషణ చేసెను!" అని అంటూ మహా సభ సభ్యులతట్టు తిరిగి స్వాధికారముతో, "మనకిక సాక్షులతో పని ఏమి? ఇదిగో, ఈ దూషణ మీరిప్పుడు విన్నారు; మీకేమి తోచుచున్నది?" అని అడిగాడు. మానసిక స్థైర్యములేని మనుష్యులు "వీడు మరణమునకు పాత్రుడు!" అని మూల్గారు (మత్తయి 26:65, 66).

కయప మరియు అతని మతసంబంధమైన సహచరులు ఒక అత్యంత ప్రాముఖ్యమైన విషయాన్ని పట్టించుకొనలేదు: ఒకడు సత్యమును చెప్పుచున్నట్లయితే వాడు దేవదూషణ చేసిన దోషి కాడా! కయప అడిగిన ప్రశ్నకు జవాబిచ్చుటకు అదొక్కటే సత్యయుతమైన సమాధానమై యుండిన కారణంచేత ఆయన దేవుని కుమారుడని యేసు ప్రకటించాడు! కయప చేయుచుండిన పని దేవుని కుమారున్ని న్యాయవిచారణ చేయుచుండినది, మారు వేషమువేసుకొనియుండిన ఒక మోసగాన్ని కాదు!

*ఇంతేగాక, యేసు తనను తాను ఆకాశ మేఘారూఢుడైవచ్చు ఒక గొప్పవాడును, నిత్యుడునైన న్యాయాధిపతిగా చిత్రీకరించుకొన్నాడు.* ఆయన మాటలు తన పునరుత్థానమును, సంఘు స్థాపనను, సువార్త వ్యాపకమును, తీతు దానిని క్రీ.శ. 70వ యేట ధ్వంసము చేసిన యెరూషలేము పట్టణ తీర్పును, మరియు అంత్యకాలములో నిర్వహింపబడు నిత్య తీర్పును సూచించుచుండిన అలంకారిక భాషయై యుండును. మనుష్యకుమారుడు రాజ్యమును స్వీకరించుచు మహా వృద్ధుడగువాని ఆజ్ఞలు అమలు చేయుచుండిన ఒక దర్శనమును దానియేలు చూశాడు (దానియేలు 7:13, 14). ఆ ప్రవచనముల – ఉండినవాడును, ఉన్నవాడును, మరియు రానైయున్నవాని గూర్చిన ప్రవచనముల – నెరవేర్పు ఆయనను గుర్తించుచున్నదని తెలియునట్లు యేసు ఈ దర్శనము యొక్క పరిభాషను ఉపయోగించాడు, ఆయనే క్రీస్తని, దేవుని కుమారుడు, మరియు రానైయున్న న్యాయాధిపతి అని ఆయన కయపకు తెలియజెప్పుచుండెను.

కయప అడిగిన ప్రశ్నకు యేసు ఇచ్చిన సమాధానము ఒక్క వాక్యమే, అట్లయినను అది ఆయనను గూర్చిన మూడు అతి గొప్ప సత్యములతో నిండియున్నది. యేసు చేసిన ప్రకటన ఆయన చేసిన అద్భుతములతోను, ఆయన తెచ్చిన అలౌకిక బోధలతోను, ఆయన అనుభవించనైయున్న మృతుల పునరుత్థానముతోను, ఆయన సత్యసంధత్వమును రూఢీపర్చు ఇతరమైన రుజువంతటితోను సంయుక్తము చేయబడినప్పుడు, ఆయన మాటలు ఆయనను గూర్చిన మారని సత్యమును మనకు తెలియజేయుచున్నవని అంగీకరింపబడవలెను. ఆయన మాటలు విన్న తరువాత, ఆయన గుర్తింపును ఎవరునూ అపార్థముచేసుకొనజాలరు.

కయప యొక్క విశాల గదిలో జరుగుచుండిన తీర్పు, చరిత్రలోని క్షణము, ఆయన తన ప్రకటనను చేయుటకు యేసు ఎన్నుకొన్న ఏర్పాటై యుండెను. ఆయన తనను గూర్చిన

సత్యము విషయమై యథార్థముగాను, సంక్షిప్తముగాను, మరియు బహిరంగముగాను చేసిన ప్రకటన ప్రకారము ఆయన యొక్క దైవత్వమును గూర్చిన అంగీకారము ఆయన ఇహలోక జీవితములో మొదటిసారియై యుండినది. అక్కడ జరుగుచుండినదేమిటో ఆయన మాటలు స్పష్టము చేసినవి. "మీరెవని సిలువవేయుచున్నారో మీరెరుగుదురా? మీరు మీ మెస్సీయాను, దేవుని కుమారుని, మీ న్యాయాధిపతిని తృణీకరించుచున్నారు, మరియు ఆయనను సిలువవేయనైయుండిన న్యాయరాహిత్యమైన వారితో కూడా అవిధేయతతో చేతులు కలుపుచున్నారు!" అని ఆయన చెప్పుచుండెను. దీనికి తోడుగా, ఆయన మాటలు అక్కడ ఉండిన ప్రతి పాపిష్ఠి హృదయమునకు ఒక విన్నపమును కలిగియుండినవి: "నీవు చేయుచున్న దాని గూర్చి నీవు ఆలోచించవా? ఇక్కడ జరుగుచున్న దానిలో గల ఒకే ఒక ప్రాముఖ్యతను నీవు గమనించవా? నీవు నన్ను సిలువ వేయుట మాత్రమేగాక, నీ అంతిమ గమ్యమునకు కూడా ముద్రవేసుకొనుచున్నావు."

❖◆❖◆❖

*కయప యెదుట జరిగినదంతా సిలువ వేయబడుటకు వెళ్లుచుండిన మార్గములో మంచి చెడుల మధ్య జరిగిన నాటకముపై కేంద్రీకరించుచున్నది. మానవుడు, రక్షణ అత్యవసరమైయున్న పాపి, వాని రక్షకుని సిలువవేసి చంపుటకు వంచనను, కుతర్కమును, మరియు వేషధారణను వాడుకొన్నాడు. అందరూ కుమ్మక్కై ఆయన తీర్పుల గూర్చి ఆలోచించిన ఆధ్యాత్మిక నాయకులు గొప్ప దైవజనులుగా నటించుచు, వాని పని వాడు చేసి ముగించుకొన్న అపవాది పక్షముగా చేరారు. వీరు మనకు నేర్పించు (గుణ) పాఠమును మనము ఎన్నడూ మరువకూడదు: సత్యము గూర్చి మనము ఎంతో చెప్పుకొనవచ్చును, సత్యము యొక్క ఉడుపును ధరించవచ్చును, మరియు మనము సత్యమునకు సంబంధించినవారమని స్వాధికారముతో చెప్పుకొనవచ్చును; అట్లయినను, దానిని మూర్తీభవించవలసిన పరిస్థితిని మనము మన జీవితములో ముఖాముఖిగా ఎదుర్కొన్నప్పుడు మనకు సత్యములో ఆసక్తి లేనేలేనదన్నట్లుగా మనము మన ప్రభువును అప్పుడు కూడా సిలువ వేయవచ్చును.*